ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో 2030 నాటికి లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థను 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

2. రాష్ట్రంలో గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్ చేశారు.

3. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ సాయంత్రం ప్రారంభమైంది.

4. అడిలైడ్ లో జరిగిన రెండో వన్డేలో భారత్ పై ఆస్ట్రేలియా జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**SRIDHAR BABU:**

తెలంగాణలో 2030 నాటికి లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థను 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మెల్ బోర్న్ లో ఆస్ బయోటిక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025 లో ఆయన కీలక ఉపన్యాసం చేస్తూ... తెలంగాణను భౌగోళిక జీవ శాస్త్రాల కేంద్రంగా నిలబెట్టేందుకు 2030 సమగ్ర కార్యాచరణను ప్రభుత్వం రూపొందించిందని చెప్పారు. విక్టోరియా ప్రభుత్వం, ఆస్ బయోటిక్

సంయుక్తంగా ఈ సమావేశం నిర్వహించింది. నూతన ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, భౌగోళిక భాగస్వామ్యాలను వేగిరపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర జీవ శాస్త్రాల విధానాన్ని సిద్ధం చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు.

**PN**

**CUSTODY:**

ప్రశాంత్ అలియాస్ సోనూ అనే గో రక్ష కుడిపై జరిగిన కాల్పుల సంఘటనను నిరసిస్తూ హైదరాబాద్ పోలీస్ డైరెక్టర్ జనరల్ కార్యాలయం వద్ద ఈ ఉదయం భారతీయ జనతా పార్టీ ఆందోళన చేపట్టింది. దీంతో డీజీపీ ఆఫీస్ వద్ద భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. ఈ దాడిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు , తదితర నేతలు డీజీపీ ఆఫీస్ వద్దకు చేరుకోగా, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బిజెపి కార్యకర్తలపై దాడి చేస్తున్న వారిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడుతోందని రామచందర్ రావు ఆరోపించారు. ఇలా ఉండగా, గో రక్షకుడిపై దాడికి సంబంధించి ఇబ్రహీంతో పాటు ముగ్గురు నిందితులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. మరొక నిందితుడు అనీఫ్ పరారీలో ఉన్నారు.

**ANI**

**BANDI:**

డిజిపి శివధర్ రెడ్డి ఘట్ కేసర్ కాల్పుల కేసులో తక్షణ చర్య తీసుకొనందుకు ఆయన క్షమాపణ చెప్పాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బాధితుడు ప్రశాంత్ సింగ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకునేందుకు రాజ్యసభ ఎంపి కె. లక్ష్మణ్, బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్, తదితరులతో కలిసి ఆయన సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిని సందర్శించారు. బాధితుడి వైద్య ఖర్చులను బిజెపి పార్టీ భరిస్తుందని పార్టీ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ... ఈ

దాడిలో నిందితుడు ఎంఐఎం పార్టీ నేత ఇబ్రహీం ఉపయోగించిన తుపాకి ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు.

**MIDDAY**

**CABINET:**

హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ సాయంత్రం ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశంలో చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్ట్, సుప్రీంకోర్టులు ఇచ్చిన ఉత్తర్వులపై, అధికారుల కమిటీ నివేదికపై కూడా మంత్రివర్గం చర్చిస్తుంది. స్థానిక సంస్థల్లో అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేయడానికి ఉద్దేశించిన ఆర్డినెన్స్ ను కూడా ఈ సమావేశంలో ఆమోదించవచ్చు. అలాగే, ప్రధాన సాగునీటి, మౌలిక సదుపాయాల అంశాలపై కూడా మంత్రివర్గం చర్చించనుంది.

**DESK**

**KTR:**

సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ కు దరఖాస్తు చేసుకోవడం చూస్తే తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత సేవల అధికారుల పరిస్థితి ఏమిటో అర్థం అవుతుందని బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. ఈరోజు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఒకవైపు, మరోపక్క మంత్రుల మధ్య విబేధాలు, ఒత్తిళ్లతో ఐఏఎస్ అధికారులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ టెండర్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బంధువుల మధ్య విబేధాల కారణంగా సీనియర్ అధికారి రిజ్వీ స్వచ్ఛంద విరమణకు పూనుకున్నారని చెప్పారు. తన కుమారిడికి టెండర్ రాకపోవడం ఎక్సైజ్ శాఖ మంత్రి జీర్ణించుకోలేక పోయారని, అయితే రిజ్వీ విఆర్ఎస్ ప్రతిపాదనను నిలిపివేయాలని మాత్రం ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు.

**PN**

**COURT-NIZAM:**

నిజాం ఏడవ నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ కు చెందిన ప్యాలెస్ లు, ఆస్తులపై నవాబ్ నజఫ్ అలీ ఖాన్ దాఖలు చేసిన పార్టీషన్ పిటిషన్ ను తిరస్కరించాలని కోరుతూ ప్రిన్స్ అజ్మత్ జా, షేకర్ జా దాఖలు చేసిన పిటిషన్ ను హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు కొట్టివేసింది. పార్టీషన్ పిటిషన్ పై జరుగుతున్న ప్రస్తుత విచారణలో అజ్మత్ జా, షేకర్ జా దాఖలు చేసిన ఈ పిటిషన్ ను సిటి సివిల్ కోర్ట్ తొమ్మిదవ అదనపు ప్రధాన న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. కాగా, నవాబ్ నజఫ్ అలీ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్ చెల్లుబాటు అవుతుందని న్యాయస్థానం పేర్కొంది.

**DESK**

**రోజ్ గార్ మేళా**

దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన రోజ్ గార్ మేళాను రేపు ఉదయం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభి  స్తారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొంటారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన వంద మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారు.

**- MIDDAY**

**SCRUTINY:**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉపఎన్నిక నామినేషన్ల ప్రక్రియ పరిశీలన పూర్తి అయింది. మొత్తం 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేయగా , 81 మంది అభ్యర్థులకు చెందిన 135 నామినేషన్లను మాత్రమే ఆమోదించారు. వివిధ కారణాల వల్ల 130 మంది అభ్యర్థులు వేసిన 186 నామినేషన్లను తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణకు రేపటి వరకు గడువు ఉంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాపై రేపు పూర్తి స్పష్టత రానుంది.

**MIDDAY**

**అవగాహన**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా , బొల్లారం బాలికల ఉన్నత పాఠశాలలో రేపటి నాయకుల కోసం బాలికల సాధికారత అనే అంశంపై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సైబర్ భద్రత , ఋతు పరిశుభ్రత , వ్యక్తిత్వ వికాసం వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద హాజరై , విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిం చారు. బాలికలు నేటి సమాజంలో సమాన అవకాశాలు పొందుతూ, స్వీయ నమ్మకం, జ్ఞానం ద్వారా రేపటి నాయకులుగా ఎదగాలని సూచించారు.

ప్రెస్ నోట్

**జోగులంబ గద్వాల**

రాష్ట్రంలో 108, 102 సేవలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని నేషనల్ క్వాలిటీ ఆడిటర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జోగులంబ గద్వాల జిల్లా, ఐజ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఉన్న ఈ అంబులెన్స్ లను తనిఖీ చేసి దస్త్రాలు, వైద్య పరికరాలు పరిశీలించారు. అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయని జోగులంబ గద్వాల జిల్లా సమన్వయకర్త రత్నమయ్య తెలిపారు.

**పిటిసి, జోగులంబ గద్వాల**

**జీఎస్టీ - సిరిసిల్ల**

కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 22 నుంచి జిఎస్టి తగ్గించడం చాలా సంతోషమని , సామాన్యులకు ఇది నిజంగా దీపావళి బహుమతి అని భావించవచ్చని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన గృహిణి లావణ్య రెడ్డి చెప్పారు.. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ..

**బైట్ ... గృహిణి లావణ్య రెడ్డి**

పిటిసి, సరిసిల్ల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

GST 2.0 సంస్కరణల వలన ప్రజల కొనుగోళ్ల శక్తి పెరిగి దేశం ఆర్థికంగా మరింత వృద్ధి సాధిస్తుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి హనుమంతరావు తెలిపారు. GST 2.0 వల్ల ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ వస్తువుల ధరలు తగ్గడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇల్లు, కార్లు కొనడానికి ఆసక్తి చూపుతున్నారని, దీంతో బ్యాంకు రుణాలకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు.

**PTC-B.KGM**

**ODI-IND VS AUS**

అడిలైడ్ లో జరిగిన రెండో వన్డేలో భారత్ పై ఆస్ట్రేలియా జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా జట్టు 2-0తో కైవసం చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా, శ్రేయాస్ అయ్యర్ లు హాఫ్ సెంచరీలు చేశారు. రోహిత్ తన 59వ ODI హాఫ్ సెంచరీని సాధించారు. దీంతో ప్రపంచ కప్‌లను మినహాయించి ఆస్ట్రేలియాలో ఆస్ట్రేలియాపై వెయ్యి ODI పరుగులు చేసిన మొదటి భారతీయ క్రికెటర్‌గా నిలిచా రు. మిచెల్ మార్ష్ టాస్ గెలిచి భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించిన తర్వాత ఆస్ట్రేలియా బౌలర్ ఆడమ్ జంపా 4 వికెట్లు పడగొట్టా రు. సిరీస్‌లో మూడో వన్డే శనివారం అక్టోబర్ 25 న సిడ్నీలో జరుగుతుంది.

**NSD**

**WEATHER:**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 5 రోజుల్లో రాష్ట్రంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడవచ్చు. గత 24 గంటల్లో రాష్ట్రంలో కొన్ని చోట్ల వర్షం కురిసిందని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**PN**

**జగిత్యాల జిల్లా**

జగిత్యాల జిల్లా , ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో యమ ద్వితీయ పర్వదినాన్ని పురస్కరించుకుని యమ ధర్మరాజుకు ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ధర్మపురి ఆలయంలోని యమధర్మరాజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. దీపావళి పండుగ తరువాత వచ్చే 2వ రోజును యమ ద్వితీయ పండుగగా భావిస్తారు.

**పీటీసీ, జగిత్యాల**

**కమీషనర్ సీపీ**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో ఈనెల 31 వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గౌష్ ఆలం తెలిపారు.

పిటిసి, కరీంనగర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

జనవరిలో ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల లో జరిగే జాతీయస్థాయి అండర్ -17 కబడ్డీ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులు , అధికారులు జిల్లాకు రానున్న నేపథ్యంలో , వారికి తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఆహారం , వసతి, తాగునీరు, వైద్య సేవలు , రవాణా, భద్రతా, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో ప్రతి విభాగం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

**PTC-B.KGM**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd OCT, 2025**
**SDP:HR (Released at 16:42) PAGE NO: 01**

**<u>COURT- NIZAM:</u>** The City Civil Court, Hyderabad, has dismissed the plea of Prince Azmet Jah and Shekhar Jah seeking rejection of the partition suit filed by Nawab Najaf Ali Khan over the palaces and properties of the late Nizam VII, Nawab Mir Osman Ali Khan Bahadur. The XI Additional Chief Judge of the City Civil Court dismissed interlocutory application filed by Azmet Jah and Shekhar Jah in the ongoing partition suit. The case involves 232 defendants, including the Indian Hotels Company Limited, which operates the iconic Taj Falaknuma Palace. The plaintiff argued that Nawab Najaf Ali Khan, being one of the rightful heirs of the Nizam VII, is in constructive possession of ancestral properties and that issues concerning ownership, possession, and valuation can only be resolved through a detailed trial on merits. After hearing the arguments and examining the evidence, the court found merit in submissions and dismissed plea for rejection of the plaint filed by Azmet Jah and Shekhar Jah. DESK 13

**<u>SCRUTINY:</u>** The scrutiny of nominations for the Jubilee Hills Assembly by-election has concluded, with 81 candidates' nominations accepted and 130 rejected out of 211 filed. According to election officials, a total of 321 nominations were received for the by-poll. Of these, 135 were found valid, while 186 were rejected during scrutiny. Last date for withdrawal of candidatures is tomorrow. Polling will be held on November 11. The final list of candidates will be announced after the withdrawal deadline i.e, tomorrow. MIDDAY 7

**<u>SRIDHAR BABU:</u>** Minister for IT and Industries Duddilla Sridhar Babu said Telangana has set an ambitious target of attracting one lakh crore rupees in new investments in life sciences sector by 2030. The government aims to generate employment for five lakh people he said. Delivering the keynote address at the AusBiotech International Conference 2025 in Melbourne — organised jointly by AusBiotech and the Government of Victoria — the Minister said State government has drawn up a comprehensive "Roadmap 2030" to position Telangana as a global life sciences hub. The minister said Telangana is preparing a comprehensive life sciences policy to accelerate innovation, infrastructure, and global partnerships.PN 9

-

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd OCT, 2025**
**SDP:HR (Released at 16:50) PAGE NO: 02**

**CUSTODY:** Bharatiya Janata Party (BJP) workers led by State BJP president Ramchander Rao and other leaders today held a protest before Director General of Police's office in Hyderabad against attack on a cow vigilante. The cow vigilante has been identified as Prashant alias Sonu. The police detained Ramachander Rao and other leaders. The State party president demanded Cow Protection Act in Telangana and slammed the Revanth Reddy government for protecting those who are attacking BJP workers. He condemned the attack on 'gaurakshak'. Meanwhile, the Rachakonda police arrested three accused including main accuse Ibrahim involved in the attack. Another accused Hannif is absconding. ANI 9

**KTR:** The Bharat Rashtra Samithi (BRS) working president K.T. Rama Rao has claimed that senior bureaucrat S.A.M. Rizvi applying for voluntary retirement from service with over nine years of service still left, clearly indicated the situation of All India Service (AIS) officers in Telangana. Addressing a press conference in Hyderabad today Taraka Rama Rao compared the situation of the bureaucrats to being caught between the devil and the deep blue sea, with Chief Minister A. Revanth Reddy pulling them from one side and his Cabinet colleagues from the other end over contracts and bills. According to Rama Rao in the case of Rizvi, the pressure behind his opting for Voluntary Retirement Scheme (VRS) apparently stemmed from an Excise Department tender that was sought allegedly by kin of Revanth Reddy and Excise Minister Jupally Krishna Rao. Unable to digest that his son did not receive the tender, the Excise Minister has now written to the Chief Secretary to halt VRS proceedings of Rizvi. PN 13

**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar today demanded an immediate apology from State Director General of Police Shivdhar Reddy and swift action in the Ghatkesar firing case. Bandi Sanjay, accompanied by Rajya Sabha MP K Laxman, BJP deputy leader Payala Shankar, and State leaders visited Yashoda Hospital in Secunderabad and enquired about victim Prashant Singh's condition. Party leaders said BJP would bear the injured man's medical expenses. Addressing reporters, Bandi Sanjay alleged AIMIM leader Ibrahim of possessing the revolver used in the attack and questioned how the weapon came into his hands. MIDDAY 8



**WEATHER:** Heavy rainfall is likely to occur at isolated places over Telangana during the next three days. The Meteorological Centre said in its daily weather report today that thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places over Telangana during the next five days. Rain occurred at few places over Telangana during the last 24 hours, the report added. PN 5

**BANKING LAWS:** The key provisions relating to nomination under the Banking Laws Amendment Act will come into effect from 1st of the next month. The Union Ministry of Finance, in a statement said that the provisions will give depositors the flexibility to make nominations as per their preference, allowing the Customers to nominate up to four persons, simplifying claim settlement for depositors and their nominees. The act aims to strengthen governance standards in the banking sector, ensure uniformity in reporting by banks to the Reserve Bank of India, enhance depositor and improve audit quality in public sector banks. NSD 8

**ODI-INDIA-AUS:** In Men's Cricket, chasing a target of 265 runs set by India, Australia were __ for ___ in____________overs n the second ODI of the three-match series at Adelaide, when reports last came in. Rohit Sharma scored 73 run and Shreyas Iyer hit half century for India. Hitman Rohit made his 59th ODI half century. With this he has become the first Indian cricketer to score 1000 ODIs runs against Australia in Australia excluding World Cups. Australian bowler Adam Zampa took 4 wickets after Mitchell Marsh won the toss and invited India to bat first. This is a must-win game for Shubman Gill led Men in Blue, as a loss would mean that they would lose the series as well. NSD 9

**CABINET:** The State Cabinet meeting began this evening at Dr. B.R. Ambedkar Secretariat in Hyderabad. The cabinet meeting chaired by Chief Minister Revanth Reddy is likely to deliberate on local body elections and BC reservations. The cabinet is expected to discuss the officials' committee report on the High Court and Supreme Court orders on BC reservations and decide the future course of action. The cabinet is also likely to approve an ordinance to scrap two-child norm for candidates in local bodies. Apart from elections and reservations, the agenda is expected to cover major irrigation and infrastructure items. DESK 8

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd OCT, 2025**
**SDP:HR (Released at 17:34) PAGE NO: 04**

**PM ROZGAR MELA:** The 17th tranche of Rozgar Mela will be held tomorrow. Prime Minister Narendra Modi will distribute appointment letters to more than 51 thousand candidates in 40 locations across the Country. In Telangana, Union Minister Kishan Reddy will distribute appointment letters to candidates. In tomorrow's programme the Union Minister will handover appointment letters to over 100 candidates. The new recruits will join various government departments. MIDDAY

**HEADLINES**

1. Minister for IT and Industries Duddilla Sridhar Babu said Telangana has set an ambitious target of attracting one lakh crore rupees in new investments in life sciences sector by 2030.
2. State party president demanded Cow Protection Act in Telangana and slammed the Revanth Reddy government for protecting those who are attacking BJP workers
3. The 17th tranche of Rozgar Mela will be held tomorrow across the country.
4. The City Civil Court dismisses plea of Prince Azmet Jah and Shekhar Jah seeking rejection of the partition suit filed by Nawab Najaf Ali Khan over the palaces and properties of the late Nizam VII, Nawab Mir Osman Ali Khan Bahadur.

**ORDER:**

SRIDHAR BABU – CUSTODY – BANDI – ROZGAR MELA – CABINET -

**BREAK**

SCRUTINY – KTR – COURT – NIZAM – WEATHER – ODI IND AUS – BANKING LAWS- OTHER ITEMS IF ANY…